## ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవం



రిజిస్ట్రేషన్ కార్యాలయంపై జండాను ఆవిష్కరిస్తున్న అధికారులు

**కంది, జూన్ 2, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కందితో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో శుక్రవారం తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలను ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు ఘనంగా జరుపుకున్నారు. రిజిస్ట్రేషన్ కార్యాలయంపై పటాన్‌చెరు సంయుక్త సబ్ రిజిష్టార్‌లు డాక్టర్‌యస్ లక్ష్మారెడ్డి, యండి గౌస్ బాబ, అధికారులు సయ్యద్ నసీర్ హుస్సేన్, ఖాజా ఖాన్, సురేష్, విక్రమ్‌రెడ్డి, ఎస్‌వి చరింత, యాదగిరి, శ్రీనివాస్‌కుమార్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు. ఆయా గ్రామాల్లోని పంచాయితీ కార్యాలయాల వద్ద సర్పంచ్‌లు, ప్రభుత్వ కార్యాలయాల వద్ద ప్రజాప్ర తినిధులు, అధికారులు జాతీయ జండాలను ఆవిష్కరించారు.



# మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
# వార్త

## కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రతి ఇంటికి తీసుకెళ్లాలి

### జిల్లా బిజెపి అధ్యక్షులు పవన్ ముదిరాజ్

**సంగారెడ్డి బ్యూరో, జూన్ 2, ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను పార్టీ కార్యకర్తలు, నాయకులు ప్రతి ఇంటికి తీసుకెళ్లి ప్రజలకు వివరించాలని జిల్లా బిజెపి అధ్యక్షులు పవన్ ముదిరాజ్ అన్నారు. శుక్రవారం బిజెపి యువమోర్చా జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్యామ్‌రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూన్ 1 నుండి 30 వరకు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న మహాజన సంపర్క అభియాన్‌లో భాగంగా ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం గత తొమ్మిది సంవత్సరాలలో సాధించిన అభివృద్ధి సంక్షేమ పథకాలు విజయాలను ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నరేందర్‌రెడ్డి, బిజెవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంత్ కృష్ణ, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజశ్వరదేశ్‌పాండే, బిజెవైఎం రాష్ట్ర సభ్యులు రాంబాబుగౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి జగన్, సంగారెడ్డి అసెంబ్లీ కన్వీనర్ పోచారం రాములు, బిజెవైఎం నాయకులు రాకేష్ ఠాకూర్, సోమ అనిల్, సందీప్‌గౌడ్, నాగేష్ యాదవ్, విజయ్ షెట్కార్ తదితరులు పాల్గొన్నారు.



నిందితుడిని ప్రవేశపెట్టి వివరాలు వెల్లడిస్తున్న పోలీసులు

## కర్ణాటకలో ఉదయ్‌కుమార్ జైన్ అరెస్టు

### రిమాండ్‌కు తరలించిన పోలీసులు

**సదాశివపేట, జూన్ 2, ప్రభాతవార్త:** పోలీసుల కళ్లు కప్పి తిరిగాడుతున్న అక్రమ వ్యాపారి ఉదయ్ జైన్‌ను పోలీసులు వలపన్ని పట్టుకున్నారు. మండలలోని ఆత్మకూర్ గ్రామానికి చెందిన ఉదయ్ కుమార్ జైన్ (52) ప్రభుత్వ అనుమతలు లేకుండా ఆత్మకూర్, పొట్టిపల్లి గ్రామాల్లో కాలం చెల్లిన పురుగు మందులు, విత్తనాలు, ఎరువులను, నిషేదిత గడ్డి మందులను విక్రయిస్తూ రైతులను దగా చేస్తుండటంతో పాటు ఎక్స్‌పయిరీ తేదీ ముగిసిన, కల్తీ కల్గిన 33 రకాల ఆహార పదార్థాలు (శీతల పానీయాలు, చాక్లెట్స్, తేనె సీసాలు తదితర) గోదాంలో నిల్వ ఉంచగా ఇటీవల వ్యవసాయ అధికారులు, ఫుడ్ సేఫ్టీ అధికారులు పోలీసులతో కలిసి గోడౌన్‌పై దాడి చేసి అక్రమ వస్తువులను (4 కోట్ల 50లక్షల రూపాయల విలువగల) అదుపులోకి తీసుకున్న విషయం పాఠకులకు విధితమే. వ్యవసాయ అధికారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు తప్పించుకు తిరుగుతున్న ఉదయ్‌కుమార్ జైన్‌ను కర్ణాటక రాష్ట్రంలో అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించినట్లు సదాశివపేట సిఐ నవీన్‌కుమార్ పేర్కొన్నారు. కాలం చెల్లిన పదార్థాలను, విత్తనాలను, పురుగుల మందులను, నకిలీ వాటిని తయారు చేసిన, విక్రయించిన వారిపై కఠిన చర్యలు తప్పవని సిఐ నవీన్‌కుమార్ హెచ్చరించారు.

## అట్టహాసంగా ప్రారంభమైన రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు

### మహమ్మద్ మహమూద్ అలీ



తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసిన రాష్ట్ర హోం శాఖ మంత్రి మహమూద్ అలీ

**సంగారెడ్డి బ్యూరో, జూన్ 2, ప్రభాతవార్త:** సంగారెడ్డి జిల్లా అన్ని రంగాలలో ప్రగతి దిశగా పయనిస్తుందని రాష్ట్ర హోం శాఖ మాత్యులు మహమ్మద్ మహమూద్‌అలీ అన్నారు. సంగారెడ్డి జిల్లాలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు అట్టహాసంగా ఘనంగా ప్రారంభమయ్యాయి. రాష్ట్ర హోం శాఖ మంత్రి మహమ్మద్ మహమూద్ అలీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తెలంగాణ తల్లి విగ్రహానికి పూల మాలంకరణ చేసి పిమ్మట అమర వీరుల స్తూపం వద్ద మంత్రి నివాళులర్పించారు. నగారా మోగించి బెలూన్లు వదిలారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసు వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆవిర్భావం తరువాత జిల్లాలో జరిగిన అభివృద్ధిని మంత్రి వివరించారు. తెలంగాణ కోసం అసువులు బాసిన జిల్లాకు చెందిన కొండాపూర్ మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన భార్గవ్ తండ్రి నోముల సత్యనారాయణను మంత్రి సత్కరించారు. 9001-2015 సర్టిఫికెట్‌లను ఆయా సర్పంచులకు, జిల్లా పంచాయతీ అధికారి సురేష్ మోహన్‌కు మంత్రి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపి బిబి పాటిల్, జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ మంజూశ్రీ జైపాల్‌రెడ్డి, ఎమ్మెల్యేలు క్రాంతి కిరణ్, భూపాల్‌రెడ్డి, మానిక్‌రావు, రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ ఛైర్మన్ చింతా ప్రభాకర్, జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్, జిల్లా ఎస్‌పి రమణకుమార్, డిసిఎంఎస్ ఛైర్మన్ శివకుమార్, అదనపు కలెక్టర్ వీరారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ నరహరిరెడ్డి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ బొంగుల విజయలక్ష్మీ పాల్గొన్నారు.

## రైతు దినోత్సవానికి ముస్తాబైన రైతు వేదికలు

### - జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్

**సంగారెడ్డి బ్యూరో, జూన్ 2, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు పది కాలాల పాటు గుర్తుండేలా ఆయా కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ అన్నారు. ఈనెల 3న నిర్వహించనున్న తెలంగాణ రైతు దినోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేసేలా జిల్లాలోని 116 క్లస్టర్‌లలోని 116 రైతు వేదికలను పండుగ వాతావరణం తలపించేలా మామిడి తోరణాలు, పూలు, సీరియల్ బల్బులతో అందంగా ముస్తాబు చేయడం జరిగిందని తెలిపారు. రైతు దినోత్సవం నాడు రైతు వేదికలలో రాష్ట్ర అవతరణ నుండి ఇప్పటి వరకు జరిగిన ప్రగతిని, ఉచిత భీమా, రైతుబంధు, రైతు భీమా, పంటసాగు వెలకువలు, నూతన పంటసాగు విధానం ఇతర వనయవసాయ అనుబంధ రంగాల గురించి వివరించడంతో పాటు భీడు భూములు పచ్చటి పంట పొలాలుగా మారిన తీరు, వ్యవసాయానికి 24 గంటల ఉచిత కరెంటు తదితర విజయాలను జిల్లాలోని రైతులకు కులంకశంగా వివరిస్తారని తెలిపారు. రైతు వేదికల వద్ద ప్రజాప్రతినిధులు, రైతుల సామూహిక భోజన కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా క్లస్టర్ పరిధిలో గల గ్రామాల రైతులు, రైతుబంధు సమితుల నాయకులు, సర్పంచులు, ఎంపిటిసిలు, జడ్పీటిసిలు, మండల అధ్యక్షులు, ప్యాక్స్ ఛైర్మన్లు, వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు, మండల స్థాయిలోని వివిధ శాఖల అధికారులు, నాయకులు పాల్గొంటారని కలెక్టర్ తెలిపారు.

## నేడు జహీరాబాద్‌కు కేంద్ర మంత్రి రూపాల రాక

**జహీరాబాద్, జూన్ 2, ప్రభాతవార్త:** ఈ నెల 3వ తారీఖున కేంద్ర పాడి పరిశ్రమ, మత్స్యశాఖ మాత్యులు పురుషోత్తం రూపాల జహీరాబాద్ పట్టణానికి హాజరువుతున్నట్లు భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన నౌబాద్ జగన్నాథ్ పేర్కొన్నారు. ఉదయం 10 గంటలకు పట్టణంలోని అతిథి హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో కేంద్ర మంత్రి పాల్గొంటారన్నారు.

# ప్రపంచంలోనే అతిపెద్ద ప్రాజెక్టు కాళేశ్వరం

**గోదావరి జలాలను జిల్లాలో గ్రామ గ్రామాన పారించుకుంటున్నాం**
**తొమ్మిదేళ్ల సంకల్పంతో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి**
**మంత్రి తన్నీరు హరీష్‌రావు**



దశాబ్ది ఉత్సవాల వేడుకల్లో మాట్లాడుతున్న మంత్రి హరీష్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** పసి రాష్ట్రంగా అవతరించిన పదేళ్లలోనే తెలంగాణలో నూరేళ్ల అభివృద్ధిని సాకారం చేసుకున్నామని మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవిర్భావ దినోత్సవంలో భాగంగా దశాబ్ది ఉత్సవాల సందర్భంగా అయన రంగధాంపల్లి చౌరస్తాలోని అమరవీరుల స్థూపానికి, ముస్తాబాద్ చౌరస్తాలోని స్వర్గీయ ప్రొ॥ జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొని జాతీయ జెండాను అవిష్కరించి మాట్లాడారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు దేశానికి దశ, దిశ, నిర్దేశించేలా ఉన్నాయన్నారు. 14 యేండ్ల పోరాటం, 9 యేండ్ల సంకల్పంతో రాష్ట్రం సర్వతో ముఖాభివృద్ధిగా నిలిచిందన్నారు. అన్ని రంగాల ప్రగతిని అవిష్కరిస్తూ ఘనంగా 21 రోజుల పాటు దశాబ్ది సంబరాలు జరుపుకోవాలని సిఎం కెసిఆర్ నిర్ణయించారని తెలిపారు. సిఎం కెసిఆర్ దీక్షాదక్షతతో రాష్ట్ర ముందడుగు వేస్తుందన్నారు. నాలుగు దశాబ్ధాల కల సిద్దిపేట జిల్లా ఏర్పాటును సిఎం కెసిఆర్ నిజం చేశారని తెలిపారు. అనాటి పాలకులు తెలంగాణ వ్యవసాయం చేయడమంటే దండగ అంటూ చిత్రీకరించారని కానీ నేడు తెలంగాణ సగం దేశానికే అన్నం పెడుతుందని కలలో కూడా ఊహించలేదన్నారు. వ్యవసాయం దండగ కాదు పండగ అని ప్రతి రైతు కళ్లలో సంతోషాన్ని నింపుతున్న ఏకైక ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వమన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల ప్రాజెక్టు కాళేశ్వరంతో గోదావరి జలాలను సిద్దిపేట జిల్లాలోని గ్రామ గ్రామాన పారించుకోవడం జరుగుతుందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా జిల్లాలో రంగనాయకసాగర్, శ్రీ కొమురవెల్లి మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్ రిజర్వాయర్లను నిర్మించుకున్నామన్నారు. జిల్లాలో గజ్వేల్, హుస్నాబాద్ రెవెన్యూ డివిజన్లు, కొత్త మండలాలు, కొత్త గ్రామ పంచాయతీలు ఏర్పాటు చేసుకున్నామన్నారు. సిద్దిపేటలో మోడల్ రైతు బజారు,సమీకృత మార్కెట్, గజ్వేల్‌లో అద్దుతమైన సమీకృత మార్కెట్‌లను నిర్మించుకున్నా మన్నారు. యువతకు సాఫ్ట్ వేర్ రంగంలో ఉపాధి కల్పించడానికి రూ.52 కోట్లతో ఐటీ టవర్ నిర్మించి ప్రారంభోత్సవానికి సిద్దం చేశామన్నారు. గ్రామీణ రహదారుల అభివృద్ధి, జాతీయ రహదారుల నిర్మాణంతో జిల్లా రూపురేఖలు మారను న్నాయన్నారు. విద్య, వ్యవసాయం, విద్యుత్, వైద్య, పర్యటక, శాంతిభద్రతల రంగాలలో జిల్లా ఘననీయమైన అభివృద్ధిని సాధించిందన్నారు. అనంతరం అమరవీరుల కుటుంబాలను మంత్రి జిల్లా కలెక్టర్‌తో సత్కరించారు. వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతి ప్రదర్శనలు చూపరులను అకట్టుకున్నాయి. కార్యక్రమంలో హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్, జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటి రోజాశర్మ, సీపీ శ్వేత, అదనపు కలెక్టర్ ముజామిల్‌ఖాన్, మున్సిపల్ చైర్మన్ మంజుల, సుడా చైర్మన్ మారెడ్డి రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ రాజర్షిషా



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రాజర్షిషా

**మెదక్ అర్బన్, జూన్2 ప్రభాతవార్త:** జూన్ 3న రైతు దినోత్సవాన్ని జిల్లాలోని 76 రైతు వేదికల వద్ద ఘనంగా నిర్వహించాలని, ప్రతి రైతు వేదిక వద్ద వేయి మంది రైతులు పాల్గొనేలా చూడాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులకు సూచించారు. శుక్రవారం రాష్ట్ర అవతరణ వేడుకల అనంతరం కలెక్టరేట్‌లో ఈ నెల 3 నుండి 5 వరకు నిర్వహించే కార్యక్రమాలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని రైతు వేదికలను అందంగా అలంకరించాలని, రైతులను ఆహ్వానించి ప్రభుత్వం అందిస్తున్న రైతుబంధు, రైతుభీమా, ఉచిత విద్యుత్ తదితర అంశాలపై లబ్ధి పొందిన రైతులతో మాట్లాడించాలన్నారు. రైతులకు పంటలపై అవగాహన కల్పించాలన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ, ఉద్యాన శాఖలు ప్రచురించిన కరపత్రికలను ఆవిష్కరించి పంపిణీ చేయాలన్నారు. వేయి మంది రైతులకు మంచి భోజనం పెట్టాలన్నారు. మండల ప్రత్యేకాధికారులు కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి ఏ చిన్న పొరపాటుకు తావివ్వకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలన్నారు. ఇది ఏ ఒక్క శాఖకో సంబంధించిందని కాకుండా అందరూ అధికారులు సమిష్టి భాగస్వ్యాంతో పని చేసి కార్యక్రమాలని దిగ్విజయం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు యేసయ్య, వెంకట శైలేష్, శ్రీనివాస్, కృష్ణమూర్తి, వినాయకశేఖర్‌రెడ్డి, ఆశా కుమార, బ్రహ్మాజీ, సాయిబాబా, విజయలక్ష్మి, జెంలా నాయక్, ఖాసీం, కరుణ తదితరులు పాల్గొన్నారు.

### జూన్ మాసం మొత్తం ప్రజావాణి కార్యక్రమం వాయిదా..

రాష్ట్రావతరణ దశాబ్ధి ఉత్సవాల నేపథ్యంలో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని జూన్ మాసం మొత్తం తాత్కాలికంగా వాయిదా వేస్తున్నామని జిల్లా కలెక్టర్ రాజర్షిషా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 2 నుండి 22 వరకు ప్రతి రోజు ఒక్కో కార్యక్రమం నిర్వహించాలని ప్రభుత్వం షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో అధికారులందరూ ఇట్టి ఉత్సవాలను విజయవంతంలో పాల్గొంటున్నందున ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేశామని ఆయన తెలిపారు. తిరిగి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించే తేదీని ప్రకటిస్తామని తెలిపారు.

### ఈ నెల 22న జిల్లా పరిషత్ సాధారణ సర్వ సభ్య సమావేశం

జిల్లా పరిషత్ సాధారణ సర్వ సభ్య సమావేశం ఈ నెల 22న ఉదయం 11 గంటలకు కలెక్టరేట్‌లోని ఆడిటోరియంలో జిల్లా పరిషత్ అధ్యక్షురాలు హేమలత శేఖర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించబడుతుందని జెడ్పీ సీఈవో వెంకట శేలైష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 2 నుండి 22 వరకు నిర్వహిస్తున్న రాష్ట్రావతరణ దశాబ్ధి ఉత్సవాల నేపథ్యంలో జూన్ 5న జరగవలసిందిగా జిల్లా పరిషత్ సర్వ సభ్య సమావేశాన్ని వాయిదా వేశామని అన్నారు. ఇట్టి విషయాన్ని ప్రజాప్రతినిధులు, అధికారులు గమనించాలని కోరుతూ ఈ నెల 22న నిర్వహించే సమావేశానికి అధికారులు సమగ్ర సమాచారంతో సకాలంలో హాజరు కావాలని కోరారు.



అమరవీరుల స్థూపానికి నివాళులర్పిస్తున్న మంత్రి హరీష్‌రావు

## జిల్లాలో ఘనంగా ప్రారంభమైన దశాబ్ది ఉత్సవాలు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** జిల్లాలోని గ్రామ గ్రామాన శుక్రవారం దశాబ్ది ఉత్సవాలు పండుగవాతా వరణంలో ప్రారంభమైనాయి. ప్రభుత్వ కార్యాలయాలతో పాటు గ్రామ పంచాయతీల వద్ద జాతీయ జెండాలను అవిష్కరించారు. ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ శ్రేణులు తెలంగాణ తల్లి విగ్రహాలకు పూలమాలలు వేశారు. అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా కేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి హరీష్‌రావు జాతీయ జెండాను అవిష్కరించారు. అనంతరం రంగదాంపల్లి చౌరస్తాలోని అమరవీరుల స్థూపానికి, ముస్తాబాద్ చౌరస్తాలోని స్వర్గీయ ప్రొ॥ జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా కలెక్టరేట్ జిల్లా అదనపు కలెక్టర్ ముజామిల్‌ఖాన్ జాతీయ జెండాను అవిష్కరించారు. పోలీసు కమిషనరేట్‌లో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సందెపొగు మహేందర్ జాతీయ జెండాను అవిష్కరించారు. పట్టణ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ మంజుల రాజనర్సు జాతీయ జెండాను అవిష్కరించారు.

## చిరు వ్యాపార రుణ సాయంలో జాతీయ స్థాయిలో సిద్దిపేట

### తెలంగాణ రాష్ట్రంలో టాప్ 10లో ప్రథమ స్థానం



పట్టణంలో చిరు వ్యాపారం చేస్తున్న దృశ్యం

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** సిద్దిపేట అన్నింటిలో అగ్రభాగన నిలుస్తువస్తుంది..ఏ రంగమైనా..ఏ విభాగమైనా..దేశ, రాష్ట్రస్థాయిలో అదర్శంగా నిలుస్తుదని చెప్పడానికి సిద్దిపేట మరో సారి జాతీయస్థాయిలో మెరిసింది. సిద్దిపేటలో చిరు వ్యాపారం, వీధి వ్యాపారం చేసే వారికి రుణాలు ఇవ్వడంలో దేశంలోనే సిద్దిపేట అగ్రస్థానంలో నిలిచింది. వీధి వ్యాపారాలు చేసే అభాగ్యులకు మంత్రి హరీష్‌రావు అండగా నిలిచి భరోసా ఇచ్చారు. జిల్లా కేంద్రంలోని ముస్తాబాద్ చౌరస్తాలో ప్రత్యేక వీధి విక్రయ వెండింగ్ జోన్ ఏర్పాటు చేసి 40 మంది వ్యాపారుల సంక్షేమానికి తోడ్పాటు అందించారు. సిద్దిపేటలో వీధి వ్యాపారులకు రుణం అందించడంలో మంత్రి హరీష్‌రావు పలు మార్లు బ్యాంక్ అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహించారు. బ్యాంకు అధికారుల సహకారంతో సిద్దిపేటలో 6525 మంది రుణాలకు దరఖాస్తు చేసుకోగా 5707 మందికి రూ.10 వేల చొప్పున రుణ సాయం మంజూరు అయింది. 2 వేల మందికి అహర భద్రతపై ప్రత్యేక శిక్షణ ఇప్పించి సర్టిఫికెట్ ఇవ్వడంతో పాటు యూనిఫామ్, గ్లౌస్‌లు అందజేశారు. దేశంలో లక్ష జనాభా కలిగిన మున్సిపాలిటీలో సిద్దిపేట మున్సిపాలిటీ ప్రథమ స్థానంలో నిలిచింది. తెలంగాణ రాష్ట్రంలో టాప్ పదిలో వరుసగా 10 మున్సిపాలిటీల్లో సిద్దిపేట మున్సిపాలిటీ ప్రథమ స్థానంలో నిలిచింది. ఢిల్లీలో జరిగిన మూడవ వార్షికోత్సవంలో ర్యాంకులను ప్రకటించారు. వీధి వ్యాపారులకు రుణ సాయంలో దేశంలో తెలంగాణ రాష్ట్రం ప్రథమ స్థానంలో నిల్వగా..అందులో 10 మున్సిపాలిటీల్లో తెలంగాణకు చెందినవి కాగా అందులో సిద్దిపేట ప్రథమ ర్యాంక్ సాధించింది.

### సమిష్ట కృషితో సాధ్యం

వీధి వ్యాపారులకు రుణ సాయం అందించడంలో దేశంలోనే సిద్దిపేట పట్టణం అగ్రస్థానంలో నిలవడం చాలా సంతోషంగా ఉందని మంత్రి హరీష్‌రావు అన్నారు. వీధి వ్యాపారుల్లో ఎంతో అత్మవిశ్వాసం..భరోసానిస్తుందని ఇదే స్ఫూర్తితో మరిన్ని రుణ సాయం అందించే దిశగా పని చేయాలని ఈ సందర్భంగా వీధి వ్యాపారులకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు.

# ఎంతో చేశాం.. ఇంకా చేస్తాం..

### అమరులను స్మరించుకోవడం మన బాధ్యత
### మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి



చిన్నశంకరంపేటలో అమరవీరుల స్థూపం వద్ద నివాళ్ళు అర్పిస్తున్న మంత్రి తలసాని, ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

**చిన్నశంకరంపేట,జూన్ 2, ప్రభాతవార్త:** దశాబ్దాలుగా పరిపాలించిన పార్టీలు చేయలేని అభివృద్ధిని తొమ్మిదేళ్లలో చేసి చూపించాం అని రాష్ట్ర మత్స్యశాఖ, సినిమాటోగ్రఫి, పశు సంవర్ధక, పాడి పరిశ్రమల శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా చిన్నశంకరంపేట పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, జిల్లా పాలనాధికారి రాజర్షి షా, ఎస్పీ రోహిణి ప్రియదర్శిణి తో కలిసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో జరగని అభివృద్ధి కేసీఆర్ కేవలం తొమ్మిది సంవత్సరాలలో చేసి చూపించారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టామని, ప్రతి రంగాన్ని అభివృద్ధి పర్చేందుకు తీవ్రంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ ర్పాటు కోసం ప్రాణలర్పించిన అమరుల ఆశయాలు,ఆకాంక్షల సాధనకు కృషి చేస్తున్నామన్నారు. అనంతరం యాదవసంఘం జిల్లా నాయకుడు పూలపల్లి యాదగిరి యాదవ్ గోంగలిని మంత్రికి అందించారు. అలాగే ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ భాగ్యలక్ష్మీరెడ్డి, అమరవీరుల స్థూపం వద్ద జడ్పీ సభ్యురాలు పట్లోరి మాదవి, మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు వైద్యాదికారి సాయి సింధూ, అలాగే ఆయా గ్రామాలలో సర్పంచులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. మెదక్‌లో నిర్వహించిన సమావేశంలో మంత్రి తలసాని చేతుల మిదుగా చిన్నశంకరంపేట తహసీల్దార్ మహెందర్ గౌడ్ ఉత్తమ తహసీల్దార్‌గా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.

# ప్రతిపక్షాలు వేడుకలు చేసుకోవడం సిగ్గుచేటు

## సిఎం కెసిఆర్‌తోనే అభివృద్ధి సాధ్యమైంది : మంత్రి తన్నీరు హరీష్‌రావు

**గజ్వేల్, జూన్ 2 (ప్రభాతవార్త):** కాంగ్రెస్, బిజెపి పార్టీలు రాష్ట్ర అవతరణ దినోత్సవం జరుపుకోవడానికి ఏమి అర్హత ఉందని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు విమర్శించారు. శుక్రవారం గజ్వేల్ పట్టణంలో ఎఫ్‌డిసి ఛైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో 60 మంది దివ్యాంగులకు స్కూటీలను అందజేసే కార్యక్రమంలో మంత్రి హరీష్‌రావు పాల్గొని మాట్లాడారు. నాడు గజ్వేల్ నియోజకవర్గం కరువు కాటకాలతో అల్లాడిందని, నేడు సిఎం కెసిఆర్ సారథ్యంలో గజ్వేల్‌లో భవిష్యత్తులో కూడా కరువు రాకుండా చేశారన్నారు. నాడు తిట్టిన వారే నేడు మెచ్చుకుంటున్నా రని, ఆంధ్రప్రదేశ్‌లో మహానాడు సభలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సైతం సిఎం కెసిఆర్ చేస్తున్న అభివృద్ధిని మెచ్చుకున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఆర్థిక వృద్ధి రేటు 1.47 నుండి 3.07 వేలకు తలసరి ఆదాయం పెరిగిందన్నారు. ఆకలితో ఉన్న వారికి సహాయం చేయడం కన్నా మిన్న ఏదీ లేదని, అందుకు నిదర్శనం ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాప్‌రెడ్డి అన్నారు. దివ్యాంగులు 60 మందికి రూ.75 లక్షలతో అటవీ శాఖ అభివృద్ధి సహకారంతో వంటేరు ప్రతాప్‌రెడ్డి అందజేయడం అభినందనీయమన్నారు.



ఆటో యూనియన్ నాయకులకు కమ్యూనిటీ హాల్ నిర్మాణ స్థలం ప్రొసిడింగ్ కాపీని అందజేస్తున్న మంత్రి

### గజ్వేల్ ప్రజలకు రుణపడి ఉంటా

గజ్వేల్ ప్రజలకు జన్మజన్మలా రుణపడి ఉంటానని మంత్రి హరీష్‌రావు పేర్కొన్నారు. గజ్వేల్ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అన్ని విధాలా సహకారం అందించిన ప్రతి ఒక్కరికి పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు. సిఎం కెసిఆర్ నేతృత్వంలో గజ్వేల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్ళానని, రాష్ట్రంలోనే గజ్వేల్‌ను రోల్‌మోడల్‌గా తీర్చిదిద్దిన ఘనత సిఎం కెసిఆర్‌కే దక్కుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 10వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా సిఎం కెసిఆర్ ఆదేశాల మేరకు చేపడుతున్న దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

### హ్యాట్రిక్ సిఎంగా కెసిఆర్

ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు గజ్వేల్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా గెలిచి మరోసారి హ్యాట్రిక్ విజయం సాధిస్తారని మంత్రి హరీష్‌రావు పేర్కొన్నారు. రాష్ట్రాన్ని, దేశాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలపాలంటే సిఎం కెసిఆర్‌తోనే సాధ్యమవుతుందన్నారు. అనంతరం వివిధ సంఘాలకు కమ్యూనిటీ హాల్‌ల నిర్మాణం కొరకు స్థలానికి సంబంధించిన ప్రొసిడింగ్ కాపీలను అందజేశారు. అలాగే దివ్యాంగులకు మూడు చక్రాల స్కూటీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో గడా అధికారి ముత్యంరెడ్డి, ఆర్డీఓ విజయేందర్‌రెడ్డి, ఎంపిపి అమరావతి, మండల పార్టీ అధ్యక్షుడు బెండె మధు, ఆత్మ కమిటీ చైర్మన్ ఊడెం కృష్ణారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ జకియొద్దీన్, మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, జెడ్‌పిటిసి పంగమల్లేశం, పిఎసిఎస్ వైస్ చైర్మన్ జేజల వెంకట్‌గౌడ్, బిఆర్ఎస్ పట్టణ యూత్ అధ్యక్షుడు స్వామిచారి, కౌన్సిలర్లు బొగ్గుల చందు, రజితగౌడ్, బాలమణి, ఉప్పల మెట్టయ్య, తలకొక్కుల భాగ్యలక్ష్మిదుర్గాప్రసాద్, రహీం, వివిధ మండలాలకు చెందిన ఎంపిపిలు, జెడ్‌పిటిసిలు, సర్పంచ్‌లు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



టేక్మాల్ మండలపరిషత్ కార్యాలయంలో జాతీయ జెండాను తలకిందులుగా ఆవిష్కరించిన దృశ్యం

## టేక్మాల్‌లో అపశృతి..జాతీయ జండాకు అవమానం

**టేక్మాల్, జూన్ 2 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవంలో అపశృతి చోటుచేసుకున్న సంఘటన మెదక్ జిల్లా టేక్మాల్ మండల పరిషత్ కార్యాలయలంలో తలకిందులుగా జాతీయ పతాకం ఆవిష్కరణ చేశారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయలంలో ఎంపిపి అధ్యక్షురాలు చింత స్వప్న ఎగుర వేసిన జాతీయ పతాకం తలకిందులుగా అవిష్కరణ చేశారు. అక్కడ ఉన్నవారు చూసి జాతీయ జండా తలకిందులుగా ఉందని చెప్పడంతో మళ్లీ జండాను దింపి సరి చేసి ఆవిష్కరించారు. పొరపాటు ఎవరిదైనా జాతీయ జండాకు అవమానం పర్చడం సరైంది కాదన్నారు. ఈ విషయమై ఎంపిడిఓ భారతీని 'వార్త' వివరణ కోరగా ఎంపిపి అధ్యక్షులు స్వప్న పొరపాటుగా ఓ తాడు లాగడం మరిచి వేరే తాడును లాగడంతో అలా జరిగిందని నిమిషంలో సరిచేశామన్నారు.

## సోనియాగాంధీ చిత్రపటానికి క్షీరాభిషేకం



సోనియాగాంధీ చిత్రపటానికి క్షీరాభిషేకంచేస్తున్న కాంగ్రెస్ నాయకులు

**నర్సాపూర్, జూన్ 2, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియా గాంధీ రుణం తీర్చుకునే సమయం ఆసన్నమైందని టిపిసిసి రాష్ట్ర ప్రదాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి, నాయకులు ఆంజనేయులుగౌడ్, సోమన్నగారి రవీందర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నర్సాపూర్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు తెలంగాణ ఆవిర్బావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్బంగా వారు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మల్లేషం ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం తెలంగాణ రాష్టాన్ని ఇచ్చిన కాంగ్రెస్ జాతీయ నాయకురాలు సోనియా గాంధీ చిత్రపటానికి పాలాబిషేకం చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఎందరో ఉద్యమకారుల త్యాగాలు, అమరుల ఆత్మబలిదానాలతో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జ్యోతి సురేశ్‌నాయక్, మాజీ జడ్‌పిటీసి శ్రీనివాస్‌గుప్త, బ్లాక్ కాంగ్రెస్ అధ్య క్షులు రిజ్వాన్,మండల కాంగ్రెస్ అధ్యక్షులు మల్లేషం, ఎంపిటీసీ రుస్తుం పేట అశోక్, మైనార్టీ సెల్ అధ్యక్షులు అజ్మత్,నాయకులు రాధాకృష్ణాగౌడ్, శ్రీశైలంయాదవ్, మల్లేష్‌యాదవ్, ఉదయ్‌కుమార్, నర్సింగరావు, రశీద్, కొండి దుర్గేశ్, రవినాయక్, మాణిక్యంగౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## వైభవంగా పెద్దమ్మ తల్లి కళ్యాణోత్సవం

**కొండపాక, జూన్ 2, ప్రభాతవార్త :** బందారం గ్రామంలో శుక్రవారం పెద్దమ్మతల్లి షష్టి వార్సికోత్సవంలో భాగంగా పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణ మహోత్సవం కనుల విందుగా నిర్వహించారు. మంత్రోచ్చారణల మధ్య భక్తుల జయ జయధ్వనులతో కళ్యాణోత్సవం ముదిరాజ్ కులస్తులు ఘనంగా జరిపించారు. భక్తులు ఒడిబియ్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కళ్యాణా నికి జిల్లా అదనపు కలెక్టర్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు అమ్మ వారికి బోనాలు సమర్పించారు. కార్యక్రమంలో ముదిరాజ్ కుల సంఘం అధ్యక్షుడు నీల వెంకటేష్, నాయకులు నీల అంజయ్య, నీల కిష్టయ్య, నీల నర్సింలు, నారాయణ, చంద్రయ్య, నీల శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## కోటి రూపాయలతో షాదిఖానా నిర్మాణం

**జగదేవ్‌పూర్, జూన్ 2 (ప్రభాతవార్త):** కోటి రూపాయల నిధులతో మండల కేంద్రంలో షాదిఖానా నిర్మాణం చేపట్టనున్నట్లు జగదేవ్‌పూర్ మండల కో-ఆప్షన్ సభ్యుడు సయ్యద్ ఎక్బాల్ తెలిపారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ మైనార్టీల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నారని, మైనార్టీల సంక్షేమం కొరకు షాది ముబారక్, రంజాన్ తోఫాలాంటి అనేక సంక్షేమ పథకాలతో మైనార్టీల అభి వృద్ధికి అండగానిలుస్తున్నారని అన్నారు. మండలానికి షాదిఖానా ఏర్పాటు గురించి మండల కో-ఆప్షన్ సభ్యునిగా మంత్రి హరీశ్‌రావు దృష్టికి తీసు కెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించి మండలకేంద్రంలో కోటి రూపాయల నిధులతో షాదిఖానా మంజూరు చేసినందుకు సిఎం కెసిఆర్, మంత్రి హరీష్‌రావు, ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎంపిపి, జెడ్‌పిటిసి, పిఎసిఎస్ చైర్మన్, ఆత్మ కమిటీ చైర్మన్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు,ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు, మండల పార్టీ అధ్యక్షులకు, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.

## దివ్యాంగులకు మూడు చక్రాల వాహనాలు అందజేత



దివ్యాంగునికి మూడు చక్రాల వాహనం అందజేస్తున్న ప్రతాప్‌రెడ్డి

**జగదేవ్‌పూర్, జూన్ 2 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని చాట్లపల్లి, పలుగుగడ్డ, వట్టిపల్లి, అలిరాజపేట తదితర గ్రామాల దివ్యాంగులకు టిఎస్ ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో మూడు చక్రాల వాహనాలను పంపిణీ చేశారు. చాట్లపల్లికి చెందిన లింగారి బిక్షపతికి మోటార్‌సైకిల్‌ను ఎంపిపి బాలేషంగౌడ్, గ్రామ సర్పంచ్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రాచర్ల నరేష్, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు కావ్య దర్గయ్య, కొండపోచమ్మ చైర్మన్ జంబుల శ్రీనివాస్‌రెడ్డి, మండల కో-ఆప్షన్ సభ్యుడు సయ్యద్ ఎక్బాల్ చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు జన్మదిన వేడుకలను పురస్కరించుకొని ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాప్‌రెడ్డి దివ్యాంగులకు టిఎస్‌ఎఫ్‌డిసి సహకారంతో స్కూటీలను అందజేయడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో ఎంపిటిసిల ఫోరం జిల్లా అధ్యక్షుడు కిరణ్‌గౌడ్, నాచారం ఆలయ డైరెక్టర్ బుద్ద నాగరాజు, గజ్వేల్ ఏఎంసి వైస్ చైర్మన్ రాచమల్ల ఉపేందర్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పనగట్ల శ్రీనివాస్‌గౌడ్, అనంతసాగర్ సర్పంచ్ దండు లావణ్యమల్లేశం, బిఆర్ఎస్ నాయకులు మహేందర్, సురేష్ పాల్గొన్నారు.

## దేవాలయంలో తాగునీటి సౌకర్యానికి మంజులరెడ్డి ఆర్థిక సహాయం

**హుస్నాబాద్, జూన్ 2, ప్రభాతవార్త :** మండలంలోని పందిల్ల గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీ రేణుక ఎల్లమ్మతల్లి బోనాల పండగ కార్యక్రమానికి సామాజిక సేవకురాలు కర్ణకంటి మంజులరెడ్డి శుక్రవారం రోజున హాజరయ్యారు.ఈ కార్యక్రమానికి హాజరైన మంజులరెడ్డికి దేవాలయం వద్దకు వచ్చే భక్తులకు,గ్రామస్థులకు మంచినీటి సౌకర్యం లేదని గౌడ సంఘం నాయకుల ద్వార తెలుసుకుని వెంటనే స్పందించిన ఆమె కరెంట్ మోటర్‌తో పాటు పైపులు వైరింగ్ కొరకు రూ 40వేల సహాయాన్ని గౌడ సంఘం కులస్థులు,పాలకవర్గం సమక్షంలో ఆ గ్రామ సర్పంచ్ తోడేటి రమేష్‌కు చెక్కును అందజేశారు.అడిగిన వెంటనే దేవాలయంలో మంచినీటి సౌకర్యం కల్పించేందుకు సహాయం అందించిన మంజులరెడ్డికి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు బొమ్మగాని ఎల్లయ్య, బొమ్మగాని అంజయ్య, రవి,సతీష్, రాజిరెడ్డి, మధుకర్, శ్రీధర్, నారాయణ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



మెదక్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం



మెదక్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముందు జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం



అల్లాదుర్గంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరిస్తు దృశ్యం



చిన్నశంకరంపేటలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఎదుట జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న రమణ



నర్సాపూర్‌లోని క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే సిహెచ్ మదన్‌రెడ్డి



నర్సాపూర్ కోర్టులో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న న్యాయమూర్తి జూనియర్ సివిల్ జడ్జి అనిత



నర్సాపూర్ మున్సిపాలిటీ కార్యాలయంలో జెండాను ఎగురవేస్తున్న మున్సిపల్ వైస్ చైర్మన్ నయిమొద్దీన్



చిన్నశంకరంపేటలో పార్టీ కార్యాలయం ముందు జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న పోగుల రాజు

# పండుగ వాతావరణంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు

**మెదక్ మున్సిపాలిటీ, జూన్ 2 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ధిఉత్సవాల సందర్భంగా మెదక్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గంగాధర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, వైస్ చైర్మన్ ఆరెళ్ల మల్లికార్జున్‌గౌడ్, కౌన్సిలర్లు కృష్ణారెడ్డి, సమీయోద్దీన్, భీమరి కిషోర్, ఆర్‌కె.శ్రీనివాస్, జయరాజ్, సుంకయ్య, కోఆప్షన్‌సభ్యులు పాలిన్‌రత్న, కిరణ్, సయ్యద్ ఉమర్, ప్రధాన కార్యదర్శి గడ్డమీది కృష్ణాగౌడ్, నాయకులు లింగారెడ్డి, రాగి అశోక్, ప్రభురెడ్డి, అరవింద్‌గౌడ్,మంగ రమేష్‌గౌడ్, బానీ మధు, నర్సింలు, పాపయ్య, మహమ్మద్, ముకుందం, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**తెలంగాణ ఏర్పాటులో సోనియా కృషి మరువలేనిది**

**డిసిసి అధ్యక్షుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి**

రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని మెదక్‌లోని డీసీసీ కార్యాలయంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ జిల్లాఅధ్యక్షుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 4 కోట్ల తెలంగాణ ప్రజల చిరకాల కోరిక నెరవేర్చిన తల్లి సోనియాగాంధీ అని, ఆమె ప్రజల గుండెల్లో చిరకాలం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి, నాయకులు సుప్రభాతరావు, బాలకృష్ణ, మామిళ్ల ఆంజనేయులు, ప్రభాకర్‌రెడ్డి, గూడూరి ఆంజనేయులు, పల్లె రాంచందర్‌గౌడ్, గోవింద్‌నాయక్, శంకర్, శ్యాంరెడ్డి, చింతల యాదగిరి, లింగంగౌడ్, శ్రీనివాస్, రాజలింగం, అవారి శేఖర్, గంట రాజు, విక్రమ్, శ్రీధర్, శ్యాంసుందర్, శ్రీమాన్‌రెడ్డి, మల్లప్ప, అనిల్, నరసింహగౌడ్, రమేష్‌రెడ్డి, మంగ మోహన్‌గౌడ్, సత్యంగౌడ్, గోపాల్ రెడ్డి, ప్రసాద్‌గౌడ్, శివకుమార్, స్వామి, చందుగౌడ్, ఇస్మాయిల్, సలీమ్, లాలూ, సునీల్, అహ్మద్, నాగులు, శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**బిజెపి కార్యాలయంలో...**

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బీజేపీ మెదక్ జిల్లా కార్యాలయం ఎదుట జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు కోసం 1300 మంది యువకులు ప్రాణత్యాగం చేశారని, ఆనాడు పార్లమెంట్‌లో తెలంగాణ ఏర్పాటుపై సుష్మా స్వరాజ్ గళం విప్పారన్నారు.కొట్లాడి సాధించుకున్న తెలంగాణ ఒక కల్వకుంట్ల కుటుంబం చేతిలో బందీ అయిందన్నారు. కార్యక్రమంలో పార్లమెంట్ కన్వీనర్ రామ్మోహన్ గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నందు జనార్దన్‌రెడ్డి, జిలనఆల ప్రధాన కార్యదర్శి సుధాకర్‌రెడ్డి, విజయ్, జిల్లా ఉపాధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ, అసెంబ్లీ కన్వీనర్ ఎక్కలదేవి మధు, మహిళా మోర్చా అధ్యక్షురాలు బెండె వీణ, పట్టణ అధ్యక్షులు నాయిని ప్రసాద్, ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బక్కవరి శివ, బీజేవైఎం ప్రధాన కార్యదర్శి సతీష్, ఎంఎల్ఎన్ రెడ్డి, జిల్లా నాయకులు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**తహసీల్దార్ కార్యాలయం ఎదుట...**

**కొల్చారం, జూన్ 2 ప్రభాతవార్త:** రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాలు పండగ వాతావరణంలో ప్రారంభమయ్యాయని ఎంపీపీ మంజులకాశీనాథ్, జెడ్పీటీసీ మేఘమాల సంతోష్, తహసీల్దార్ చంద్రశేఖర్‌రావు, ఎంపీడీవో గణేష్‌రెడ్డి, వైస్ ఎంపీపీ అల్లు మల్లారెడ్డి అన్నారు. శుక్రవారం కొల్చారం మండలంలో దశాబ్ధి ఉత్సవాల సందడి పండగలా ప్రారంభమైంది. ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజు ప్రభుత్వ కార్యాలయాల వద్ద జాతీయ జెండాలను ఆవిష్కరించారు. కొల్చారం పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్ఐ సార శ్రీనివాస్‌గౌడ్, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ చంద్రశేఖర్‌రావు, మండలపరిషత్ అభివృద్ధి కార్యాలయం వద్ద ఎంపీపీ మంజుల, వ్యవసాయ కార్యాలయం వద్ద ఏవో శ్వేత, మండల వనరుల కేంద్రం వద్ద ఎంపీడీవో గణేష్‌రెడ్డి, ఐకేపీ కార్యాలయం వద్ద ఏపీఎం సుశీల్వ, కస్తూరిబా గాంధీ పాఠశాల వద్ద ప్రత్యేక అధికారిణి శ్వేత, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద వైద్యులు రమేష్, బీసీ హాస్టల్ వద్ద వార్డెన్ భాను సింగ్, వెటర్నరీ ఆసుపత్రి వద్ద వెటర్నరీ అసిస్టెంట్ గట్టయ్య, కొల్చారం గ్రామ పంచాయతీ వద్ద సర్పంచి బొబ్బిలి ఇందిరా ప్రియదర్శిని, మెదక్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చందపురం సావిత్రిరెడ్డిలు జెండా ఆవిష్కరించి, తెలంగాణ తల్లి విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అలాగే రంగంపేట, కిష్టాపూర్, రాంపూర్, దేవుని వెంకటాపూర్, పోతిరెడ్డిపల్లి, నాయిని జలాల్‌పూర్, కొంగోడ్, వరిగుంతం, మాందాపూర్, ఎనగండ్ల, తుక్కాపూర్, అప్పాజిపల్లి, సంగాయిపేట గ్రామాల్లో సర్పంచులు బండి సుజాత రమేష్, కుకునూరు మంజులసత్యనారాయణగౌడ్, సువర్ణ రమేష్, కర్రె లచ్చయ్య, తిరుణగారి గోదావరి వెంకట్ రాములు, రామ్‌రెడ్డి, విష్ణువర్దన్‌రెడ్డి, వీరారెడ్డి, మాధవి, శ్రీశైలం, పాశం మానస శ్రీనివాస్‌రెడ్డి, చలం ఝాన్సీ యాదగిరి, ఉమాశ్రీకాంత్, నెల్లి కిష్టయ్య పంచాయతీ కార్యాలయాల వద్ద జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల కార్యదర్శులు, బీఆర్ఎస్ నాయకులు, ఎంపీటీసీలు, ఎంపీపీ అల్లు మల్లారెడ్డి, ఉప తహశీల్దార్ కిషోర్, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ ప్రభాకర్ పాల్గొన్నారు.

**టేక్మాల్‌లో...**

**టేక్మాల్, జూన్ 2 ప్రభాతవార్త:** మండలంలో ఘనంగా తెలంగాణ ఆవతరణ దినోత్సవ సంబురాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. తెలంగాణ ఉద్యమ పోరాటంలో ఆమరులు చేసిన త్యాగల ఫలితమే తెలంగాణ రాష్ట్రమని పలువురు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు వీరప్ప, సిద్దయ్య భాస్కర్, సుధాకర్, అవినాష్, రమేష్,యశ్వంత్‌రెడ్డి, రవి, సాయి, కిషన్, పాపయ్యలతో పాటు తదితరులున్నారు.

**నర్సాపూర్‌లో...**

**నర్సాపూర్, జూన్ 2, ప్రభాతవార్త:** పట్టణంలో శుక్రవారం తెలంగాణా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సంబరాలు అంబరాన్నంటాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి ఆవిష్కరించగా కోర్టులో న్యాయమూర్తి, జూనియర్ సివిల్ జడ్జి అనిత జాతీయ జెండాను ఆవిష్కరించారు. అదేవిధంగా ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ శ్రీనివాసులు, ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ మార్టిన్ లూథర్, నర్సాపూర్ మున్సిపల్ కార్యాలయం వద్ద వైస్ చైర్మన్ ఎండి.నయీమొద్దీన్, కమిషనర్ వెంకట్‌గోపాల్, పోలీస్‌స్టేషన్‌లో సిఐ షేక్‌లాల్ మధార్, రెవెన్యు కార్యాలయంలో తహసీల్దార్ ఆంజనేయులు, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏడిఎ సురేఖ, ఎక్సైజ్ కార్యాలయంలో సిఐ పద్మ, ఫారెస్ట్ కార్యాలయంలో ఎఫ్ఆర్ఓ అంబర్ సింగ్, పిఏసిఎస్ కార్యాలయంలో చైర్మన్ రాజుయాదవ్, ఐకెపి కార్యాలయంలో ఏపిఎం గౌరీశంకర్, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు మల్లేషం, జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ రవీందర్, బిజెపి కార్యాలయం ఎదుట ఆ పార్టీ అసెంబ్లీ కన్వీనర్ వాల్దాస్ మల్లేష్‌గౌడ్, ప్రభుత్వ కార్యాలయాల్లో, పాఠశాలలో, కళాశాలలో జాతీయ జెండాను ఎగుర వేశారు.



కొల్చారంలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం



టెక్మాల్‌లో జాతీయ జండను ఎగురవేస్తున్న దృశ్యం

**అల్లాదుర్గంలో...**

**అల్లాదుర్గం, జూన్ 2 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో శుక్రవారం పలు కార్యాలయాల వద్ద తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలపరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ అనిల్‌కుమార్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ తులసీరాం, పోలీస్‌స్టేషన్ వద్ద సీఐ జార్జ్, ఎస్ఐ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, ఏపీఎం కార్యాలయం వద్ద నాగరాజు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాతీయ గీతాలాపన నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శంకర్, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పల్లెగడ్డ నర్సింలు, ఎంపీటీసీలు, వివిధ కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

**ఉద్యమకారులకు సన్మానం**

అల్లాదుర్గంలో శుక్రవారం తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా మాజీ జెడ్పీటీసీ మమత బ్రహ్మం ఉద్యమకారులను శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా మమత బ్రహ్మం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా ఉద్యమకారులను గుర్తించి వారిని అన్ని విధలా అండగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు మోహన్ రాథోడ్, పాల రాములు, బ్రహ్మం, గోపాల్, తులసీదాస్, అక్క దుర్గయ్య, మహేష్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

**వెల్దుర్తి మండలంలో...**

**వెల్దుర్తి, జూన్2 ప్రభాతవార్త:** మండల వ్యాప్తంగా శుక్రవారం తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండల కేంద్రమైన వెల్దుర్తిలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ నాగవర్ధన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం రైతు వేదిక వద్ద జరిగే కార్యక్రమాల ఏర్పాట్లను స్థానిక ఎమ్మెల్యే మదన్‌రెడ్డి పరిశీలించారు.కార్యక్రమంలో ఎంపీపీ స్వరూప నరేందర్‌రెడ్డి, జెడ్పీటీసీ రమేష్‌గౌడ్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో...**

**చిన్నశంకరంపేట, జూన్ 2, ప్రభాతవార్త:** తెలంగాణ ఇచ్చిన ఘనత సోనియా, కాంగ్రెస్ పార్టీదేనని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు పోతరాజు రమణ అన్నారు. శుక్రవారం రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయం ముందు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువత, విద్యార్థుల త్యాగఫలితం.. సోనియా కారణంతోనే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు సాధ్యమైందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అంజాగౌడ్, వెంకట్‌గౌడ్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

**బిజెపి ఆధ్వర్యంలో...**

ఎందరో అమరులు, యువకులు, విద్యార్థుల ప్రాణ త్యాగాల ఫలి తమే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని బిజెపి మండల అధ్యక్షుడు పోగుల రాజు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయం ఎదుట జాతీయ జెండా ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షుడు జనగామ మల్లారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు సురేష్‌గౌడ్, సీనియర్ నాయకులు వనం నర్సింలు, వెంకన్న, మండల ఉపాధ్యక్షులు మేడి స్వామి, రాజు యాదవ్, పట్టణ అధ్యక్షులు ఆకుల రాజు, నాయకులు మేడి శ్రీనివాస్, నర్సింలు, సయ్యద్; భూపాల్, ఉపేందర్, నాగరాజు, మహేష్, సత్యనారాయణ, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## ఒకే రోజు నాలుగు ఇళ్లల్లో చోరీ..

కొల్చారం, జూన్2 ప్రభాతవార్త: మండల పరిధిలోని వరిగుంతం గ్రామంలో గురువారం రాత్రి గుర్తు తెలియని దుండగుడు నాలుగు ఇళ్లల్లో చోరీ చేశారు. గ్రామానికి చెందిన తిమ్మయ్యగారి మొగులయ్య ఇంట్లో 85 వేల నగదుతో పాటు ఒక తుల బంగారం ఎత్తుకెళ్లినట్లు బాధితులు తెలిపారు. అలాగే బోడ నర్సింలు, బోడ దాసు, బూతిపురం శేఖర్ ఇళ్లల్లో సైతం చోరీకి దుండగుడు ప్రయత్నించాడు. సీసీ కెమెరాల పుటేజిని చూసిన గ్రామస్థులు చోరీ పాల్పడిన దుండగుడు నాయిని జలాల్‌పూర్ గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించినట్లు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో తెలంగాణ అవిర్భావ వేడుకలు

**సిద్దిపేటరూరల్/కోహెడ, జూన్ 2, ప్రభాతవార్త :** జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో తెలంగాణ అవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భగంం సోనియాగాంధీ చిత్ర పటాలకు పాలాభిషేకం చేసి జాతీయ జెండాలను అవిష్కరించారు.ఈ సందర్బంగా సోనియాగాంధీకి, కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా నినాదాలు హోరెత్తించారు.

**పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో**

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎం.డి.ఇమామ్ (అత్తు) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో జాతీయజెండాను అవిష్కరించారు. ఈ సందర్బంగా సోనియాగాంధీ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు లక్ష్మీ క్ర, గంప మహేందర్‌రావు,సొప్పదండి చంద్రశేఖర్, సతీష్‌గౌడ్, గయాజుద్దీన్, రామచంద్రం, బిక్షపతి,మధు తదితరులు పాల్గొన్నారు.

**ఓబిసిసెల్ అధ్వర్యంలో..**

డీసీసీ ఓబిసి సెల్ అధ్యక్షులు డాక్టర్ లక్కరసు సూర్యచంద్రవర్మ అధ్వర్యంలో తెలంగాణ అవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్బంగా జాతీయ జెండాను అవిష క్రరించి సోనియాగాంధీకి ధాన్యవాదలు తెలిపారు. అమర వీరుల త్యాగాలకు చలించి సోనియాగాంధీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. తెలంగాణ ఇచ్చింది తెచ్చింది కాం గ్రెస్ పార్టీయేనని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను పూర్తిగా విస్మరిస్తున్నాయన్నారు. కార్యక్రమంలో పార్టీనాయకులు కలీం, నర్సింహ్మారెడ్డి, షాబుద్దీన్, శ్రీనివాస్‌గౌడ్, సీతాబాలు, దిలీప్, చిరంజీవి, ప్రసాద్, మొన్న, సందీప్, కుమార్, మల్లేశం, రాకేష్, నరేష్, రాజు, జావేద్, అర్షద్, బాలరాజు, రాజు తదితరులు పాల్గొన్నారు.

**టిపిసిసి ఆధ్వర్యంలో...**

టిపిసిసి ప్రధాన కార్యదర్శి పూజల హరికృష్ణ అధ్వర్యంలో తెలంగాణ అవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించి ముస్తాబాద్ చౌరస్తాలో జాతీయ జెండాను అవిష్కరించారు. అనంతరం సోనియా గాంధీ చి త్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ నాలుగున్నర కోట్ల ప్రజల దశాబ్దాల అకాంక్షను నేరవేర్చింది సోనియాగాంధీ అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్టాన్ని ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీకి రాబోయే రోజుల్లో ప్రజలు అండగా నిలువాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు రాజేశంగౌడ్, మహిపాల్‌రెడ్డి, ఎల్లం, మహేందర్‌రెడ్డి, పద్మారెడ్డి, నర్సింలు, రాజు, నరహరి, రాజు, ఆంజనేయులు,అజ్మత్, సాయిప్రతాప్, అర్జున్, బాబు, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

**కోహెడలో...**

కోహెడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో తెలంగాణ అవిరా భవ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షులు మంద ధర్మయ్య సోనియాగాంధీ చిత్ర పటానికి పాలాభిషేకం చేసి జాతీయ జెండాను అవిష్కరించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ సోనియాగాంధీ కరుణతోనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సిద్దించిందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు సుధాకర్, ప్రతాప్‌రెడ్డి, దుర్గారెడ్డి, వెంకటస్వామి, బాలకిషన్, శంకర్, శ్రీనివాస్‌గౌడ్, సారయ్య, తిరుపతిరెడ్డి, రవీందర్, శ్రీనివాస్, రాజేందర్‌రెడ్డి, శ్రీనివాస్, ఎల్లయ్య, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



సిద్దిపేటలో కాంగ్రెస్‌పార్టీ అధ్వర్యంలో జాతీయజెండాను అవిష్కరిస్తున్న దృశ్యం



సిద్దిపేటలో జాతీయ జెండా అవిష్కరించి మాట్లాడుతున్న సూర్యవర్మ



మహంకాళమ్మ దేవాలయంలో పూజలునిర్వహిస్తున్న ఎంపిపి, జెడ్‌పిటిసి

## మహంకాళమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు

**మర్కుక్, జూన్ 2 (ప్రభాతవార్త):** దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సిఎం కెసిఆర్ ఆయురారోగ్యాలతో ఉంటూ రాష్ట్రంలో మరోసారి అధికారంలోకి రావాలని కోరుతూ శుక్రవారం మర్కుక్‌లో నూతనంగా నిర్మించిన మహంకాళమ్మ దేవాలయంలో ఎంపిపి పాండుగౌడ్, జెడ్‌పిటిసి మంగమ్మ రాంచంద్రం, వైస్ఎంపిపి బాల్‌రెడ్డి, రైతుబంధు మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ భాస్కర్, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు కృష్ణయాదవ్‌లు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి కెసిఆర్ పేరుపై అర్చనలు చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఈనెల 2 నుండి 21 వరకు బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన పలు అభివృద్ధి పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ముందుకు సాగుదామన్నారు. శనివారం మండల వ్యాప్తంగా రైతు వేదికల వద్ద సమావేశాలు, సామూహిక భోజన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి పాలకులు, అధికారులు, ప్రజలు పెద్దఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు నర్సింహ్మారెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**వర్గల్, జూన్ 2 (ప్రభాతవార్త):** ద్విచక్ర వాహనం అదుపుతప్పి చెట్టును ఢీకొన్న సంఘటనలో ఒక వ్యక్తి చికిత్స పొందుతూ మృతిచెందిన సంఘటన వర్గల్ మండలంలో జరిగింది. గౌరారం ఎస్ఐ సంపత్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం గతనెల 17వ తేదీన మండలంలోని సీతారాంపల్లి గ్రామానికి చెందిన రాజపేట కనకరాజు(40) మరో వ్యక్తి కూచుగారి గాలయ్యతో కలిసి ద్విచక్ర వాహనంపై అచ్చాయిపల్లి గ్రామంలో జరుగుతున్న వివాహానికి వెళ్తుండగా సీతారాంపల్లి గ్రామ శివారులో అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న చెట్టును ఢీకొన్నారు. దీంతో వారికి తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం లక్ష్మక్కపల్లి ఆర్‌విఎం ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ రాజపేట కనకరాజు శనివారం మృతిచెందినట్లు ఎస్ఐ తెలిపారు. మృతుడు కనకరాజు భార్య భార్గవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# గ్రామ గ్రామాన ఘనంగా ప్రారంభమైన దశాబ్ది ఉత్సవాలు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని పదో సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా సిఎం కెసిఆర్ అదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా దశాబ్ధి ఉత్సవాల కార్యక్రమంలో భాగంగా మంల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాలను అవిష్కరించి రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎంపిపి కార్యాలయంలో ఎంపిపి లింగాల నిర్మల జాతీయ జెండాను అవిష్కరించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**కొమురవెల్లిలో...**
దశాబ్ధి ఉత్సవాలలో భాగంగా మండల కేంద్రంలోని శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవాలయం అవరణలో దేవాలయ పాలక మండలి చైర్మన్ గీస భిక్షపతి జాతీయ జెండాను అవిష్కరించారు. కార్యక్రమంలో అలయ ఏఈవో అంజయ్య, శ్రీనివాస్, అలయ సూపరింటెండెంట్ నీల శేఖర్, ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్, అర్చకులు, ఒగ్గు పూజారులు, ప్రజాప్రతినిధులు, ధర్మకర్తలు సౌజన్యరెడ్డి, సిద్ది లింగం తదితరులు పాల్గొన్నారు.

**చిన్నకోడూరులో...**
చిన్నకోడూరు మండల పరిధిలోని గ్రామ గ్రామాన తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు పండుగ వాతావరణంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని అయా గ్రామ పంచాయతీలు, ప్రభుత్వ కార్యాలయాల వద్ద జాతీయ జెండాలను సర్పంచ్‌లు, అధికారులు అవిష్కరించారు. ఎంపిపి కార్యాలయంలో ఎంపిపి కూర మాణిక్యరెడ్డి, ఎఎంసి కార్యాలయం వద్ద ఎఎంసి చైర్మన్ కొండం వనితరవీందర్‌రెడ్డి తదితరులు జాతీయ జెండాలను అవిష్కరించారు. మండల కేంద్రంలోని బస్టాండు అవరణలో తెలంగాణ తల్లి విగ్రహానికి ఎంపిపి మాణిక్యరెడ్డి పూల మాలలు వేశారు. 21 రోజుల పాటు నిర్వహించే దశాబ్ధి ఉత్సవాలను విజయవంతం చేయాలని ఎంపిపి కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు కీసర పాపయ్య, కాముని ఉమేష్‌చంద్ర, ఇట్టబోయిన శ్రీనివాస్, సాదక్, బంక పోచయ్య, కొలను రఘు, ముత్యం తదితరులు పాల్గొన్నారు.

**కొండపాకల మండలంలో...**
**కొండపాక, జూన్ 2, ప్రభాతవార్త :** తెలంగాణ అవిర్బావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం కొండపాక, కుకునూరు పల్లి మండలాల్లో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయాలు, ఎంపిడిఒ, రైతు వేదికలు, పిహెచ్‌సిలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, గ్రామపంచాయతీ కార్యాలయాలు, పోలీస్‌స్టేషన్ లలో, అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ పతకాన్ని ఎగురవేసి సీట్లు, పండ్లు ఒకరికొకరు తినిపించుకొని ఘనంగా సంబరాలు చేసుకున్నారు. అనంతరం బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమాల్లో తహసీల్దార్‌లు రామేశ్వర్, అశాజ్యోతి, ఎంపిడిఒ రాంరెడ్డి, ఎంపిపి ర్యాగళ్ల సుగుణ, వైస్ ఎంపిపి దేవి రవీందర్, ఆర్‌బిఎస్ మండల కో అర్డినేటర్ దుర్గయ్య, సర్పంచులు చిట్టి మాధురి, బచ్చలి మహిపాల్, కిరణ్ కుమార్, కొల శ్రీనివాస్, మల్లమారి రవీందర్, అరెపల్లి మహదేవ్‌గౌడ్, లావణ్య, ఎంపిటిసిలు సాయిబాబా, పత్తి ఆంజనేయులు, గురజాడ బాలాజీ, మంచాల అనసూయ, అరుట్ల లక్ష్మి, నాయకులు మంచాల కనకరాములు, ఈగ స్వామి, కాన్గుల కర్ణాకర్, కొంతం రాజు, మాజీ సర్పంచ్ ఐలం యాదవ్, తదితరుల పాల్గొన్నారు.

**మర్కుక్ మండలంలో...**
**మర్కుక్, జూన్ 2 (ప్రభాతవార్త):** దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మండల వ్యాప్తంగా పాలకులు, అధికారులు మువ్వన్నెల జెండా ఎగురవేసి సంబరాలు జరుపుకున్నారు. మర్కుక్‌లో ఎంపిడిఓ కార్యాలయం ఎదుట ఎంపిపి పాండుగౌడ్, మేజర్ గ్రామపంచాయతీ వద్ద సర్పంచ్ భాస్కర్, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ భాగ్యరేఖ, పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్ఐ హరీష్‌గౌడ్, రైతు వేదిక వద్ద ఏఓ నాగేందర్‌రెడ్డి, మండలంలోని గ్రామపంచాయతీల వద్ద సర్పంచ్‌లు మువ్వన్నెల జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపిపి పాండుగౌడ్, జెడ్‌పిటిసి మంగమ్మరాంచంద్రంలు మాట్లాడుతూ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ప్రతి ఒక్కరూ భాగస్వాములై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి బాల్‌రెడ్డి, రైతుబంధు మండల అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు కృష్ణ యాదవ్, ఎంపిడిఓ ప్రవీణ్, ఎంపిఓ లింగం, ఎంపిటిసిలు నరేందర్, చైతన్యశంకర్‌రెడ్డి, బాల్‌నర్సమ్మ, ధనలక్ష్మికృష్ణ, మండల కో-ఆప్షన్ సభ్యురాలు సాహెర నరేష్, నాయకులు మహేష్, అజయ్‌రెడ్డి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్, వైద్య సిబ్బంది, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

**హుస్నాబాద్‌లో...**
**హుస్నాబాద్, జూన్ 2, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. హుస్నాబాద్ ఆర్డీవోకార్యాలయంలో ఆర్డీవో బెన్‌షాలోమ్, మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిపి లకావత్ మానససుభాష్, బిజెపి పార్టీ కార్యాలయంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్‌బాబు, అంబేద్కర్ చౌరస్తాలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నాయకులు అల్గిరెడ్డి ప్రవీన్‌రెడ్డి, సిపిఐ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గడిపె మల్లేష్‌తోపాటు నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు జాతీయ జెండాను అవిష్కరించారు.

**జగదేవ్‌పూర్ మండలంలో...**
**జగదేవ్‌పూర్, జూన్ 2 (ప్రభాతవార్త):** మండలకేంద్రంతో పాటు మండలంలోని చాట్లపల్లి, వట్టిపల్లి, మునిగడప, తీగుల్, ఇటిక్యాల తదితర గ్రామాల్లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అన్ని గ్రామాల్లో పంచాయతీల ముందు, ప్రభుత్వ కార్యాలయాల వద్ద జాతీయ జెండాను ఎగరవేసి వేడుకలను నిర్వహించుకున్నారు. మండలకేంద్రంలోని పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్ఐ కృష్ణ మూర్తి, ఎంపిపి కార్యాలయం వద్ద ఎంపిపి బాలేషంగౌడ్, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ రఘువీరారెడ్డిలు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు తెలంగాణ సాధించుకున్న తీరును వివరిస్తూ స్వీట్లు పంచుకొని సంబరాలు నిర్వహించుకున్నారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి సుధాకర్‌రెడ్డి, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రాచర్ల నరేష్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పనగట్ల శ్రీనివాస్‌గౌడ్, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు మాసూరి కావ్యదర్గయ్య, జిల్లా ఫోరం అధ్యక్షుడు కారింగుల కిరణ్‌గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ ఆలేటి ఇంద్రసేనారెడ్డి, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**వర్గల్ మండలంలో...**
**వర్గల్, జూన్ 2 (ప్రభాతవార్త):** మండల వ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాల వద్ద, గ్రామ పంచాయతీలు, రైతు వేదికలవద్ద జెండా ఎగురవేసి ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో సిఎం కెసిఆర్ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి బాలమల్లుయాదవ్, ఎంపిపి లతారమేష్‌గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ ఇర్రి రామకృష్ణారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వేలూరి వెంకట్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు నాగరాజు, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు పాశం శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు సంతోషవెంకటేశ్, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు జాలిగామ వెంకటేష్‌గౌడ్, గౌరారం గ్రామ సర్పంచ్ వినోద నర్సింహ్మారెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

**మిరుదొడ్డి మండలంలో...**
**మిరుదొడ్డి, జూన్ 2, ప్రభాతవార్త :** రాష్ట్ర అవతరణ వేడుకల్లో భాగంగా దశాబ్ధిఉత్సవాలను శుక్రవారం మండల పరిధిలోని అయా గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలతో పాటు గ్రామ పంచాయతీలలో అధికారులు, సర్పంచ్‌లు జాతీయ జెండాలను అవిష్కరించి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ ఉదయశ్రీ, ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపి గజ్జల సాయిలు, ప్రాథమిక అరోగ్య కేంద్రంలో డాక్టర్ షమీం సుల్తానా, ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ జోగు ప్రభుదాస్, పిఎసిఎస్ కార్యాలయం వద్ద చైర్మన్ బక్కి వెంకటయ్య, బిఆర్ఎస్ పార్టీ అధ్వర్యంలో పార్టీ మండల అధ్యక్షులు తోట అంజిరెడ్డి జాతీయ జెండాలను అవిష్కరించారు. కాగా భూంపల్లి-అక్బర్‌పేట మండలంలో సైతం దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించి జాతీయ జెండాలను అవిష్కరించారు. కాగా మిరుదొడ్డి పాత బస్టాండు సమీపంలో ఇందిరాగాంధీ విగ్రహం వద్ద భూంపల్లి-అక్బర్‌పేట ఎక్స్ రోడ్డులో దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి జాతీయ జెండాలను అవిష్కరించారు. సోనియగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అయన వెంట పార్టీ నాయకులు భూమాగౌడ్, భూపాల్‌గౌడ్, మద్దెల సుదర్శన్, యాదగౌడ్, మంచాల మల్లేశం, మద్దెల రాజేశం, పాతూరి వెంకటస్వామిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**ములుగు మండలంలో...**
**ములుగు, జూన్ 2 (ప్రభాతవార్త):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలను ములుగు మండల వ్యాప్తంగా శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ములుగు పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్ఐ రంగ కృష్ణ, ఎంపిడిఓ కార్యాలయం వద్ద ఎంపిపి లావణ్య అంజన్‌గౌడ్, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ ప్రవీణ్‌రెడ్డి, వ్యవసాయ సహకార సంఘం వద్ద చైర్మన్ అంజిరెడ్డి, వంటిమామిడి కూరగాయల మార్కెట్ వద్ద అధ్యక్షుడు జహంగీర్‌లు జాతీయ జెండాలను ఎగురవేశారు. అలాగే మండలంలోని గ్రామపంచాయతీల వద్ద సర్పంచ్‌లు జాతీయ జెండాలను ఎగురవేసి తెలంగాణ అవతరణ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాష్ట్రాన్ని సాధించిన తర్వాత ముఖ్యమంత్రి కెసిఆర్ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలతో రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి జయమ్మ అర్జున్‌గౌడ్, ఎంపిపి ఉపాధ్యక్షుడు దేవేందర్‌రెడ్డి, జిల్లా కో-ఆప్షన్ సభ్యుడు సయ్యద్ సలీం, ఏఎంసి వైస్ చైర్మన్ కోడూరు భూపాల్‌రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ కుక్కల నరేష్‌గౌడ్, ఎంపిడిఓ వెంకటేశ్వర్‌రెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

**నారాయణఖేడ్ మండలంలో...**
**నారాయణఖేడ్, మే 2 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం ఏర్పడి తొమ్మిది వసంతాలు పూర్తిచేసుకుని జూన్ 2న దశాబ్ది లోకి అడుగు పెడుతున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఆవతరణ దినోత్సవం సంబురాలు తెలంగాణలో ఘనంగా జరుపుకుంటున్నారని నారాయణఖేడ్ ఎమ్మెల్యే ఎం. భూపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నారాయణఖేడ్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాల వేసి జాతీయ జెండాను ఎగురవేశారు. మున్సిపాల్, తహశీల్దార్, ఆర్డీఓ కోర్టు, ప్రభుత్వ జూనియర్ కళశాల పోలీసుస్టేషన్ , గ్రామపంచాయతీలు, ప్రభుత్వ కార్యాలయాల్లో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది తెలంగాణ సంబురాలు జరుపుకుని జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.


బెజ్జంకిలో జాతీయ జెండాను ఎగరేస్తున్న ఎంపిపి


కొండపాకలో జాతీయ జెండాను ఎగుర వేస్తున్న దృశ్యం


మర్కుక్‌లో జెండా ఆవిష్కరిస్తున్న ఎంపిపి పాండుగౌడ్


హుస్నాబాద్‌లో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఆర్డీవో


చాట్లపల్లిలో ఆవిర్భావ వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం


గౌరారంలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న సర్పంచ్ వినోదనర్సింహారెడ్డి


మిరుదొడ్డిలో జాతీయ జెండాను అవిష్కరిస్తున్న దృశ్యం


ములుగు వ్యవసాయ మార్కెట్ వద్ద జెండా ఎగురవేసిన చైర్మన్ జహంగీర్


ఖేడ్‌లో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

## ఘనంగా మంత్రి హరీష్‌రావు జన్మదిన వేడుకలు


మంత్రి హరీష్‌రావును సన్మానించి చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

**ములుగు, జూన్ 2(ప్రభాతవార్త):** మండల కేంద్రంలో కెబిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మంత్రి హరీష్‌రావు హాజరు కాగా కెబిఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు కొన్యాల బాల్‌రెడ్డి ఆధ్వర్యంలో మంత్రి హరీష్‌రావుకు పుష్పగుచ్ఛం అందజేయడంతో పాటు శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం బాల్‌రెడ్డి మాట్లాడుతూ నిరంతరం ప్రజల మధ్యనే ఉంటూ వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటున్న మంత్రి హరీష్‌రావు నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, వంటిమామిడి మార్కెట్ కమిటీ చైర్మన్ జహంగీర్, డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకుడు జుబేర్ పాషా, పిఎసిఎస్ వైస్ చైర్మన్ కుక్కల నరేష్‌గౌడ్, ఏఎంసి డైరెక్టర్ రాందాస్, బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు మురళీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

## నత్తనడకన వెజ్ నాన్‌వెజ్ మార్కెట్ నిర్మాణ పనులు


నిర్మాణ పనులను పరిశీలిస్తున్న కౌన్సిలర్ లింగం

**చేర్యాల, జూన్ 2, ప్రభాతవార్త :** పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న వెజ్, నాన్‌వెజ్ మార్కెట్ నిర్మాణ పనులు నత్తనడక సాగుతున్నాయని కాంగ్రెస్ పార్టీ నాయకులు, 2వ వార్డు కౌన్సిలర్ చెవిటి లింగం ఆరోపించారు. శుక్రవారం ఆయన నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వెజ్, నాన్‌వెజ్ దుకాణాలు ఉన్నచోట సరైన సౌకర్యాలు లేక వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఏడాదిలోగా పనులు పూర్తి చేసి అప్పగిస్తామని కాంట్రాక్టర్ కల్లబొల్లి మాటలు చెప్పి జాప్యం చేస్తున్నారని మండిపడ్డాడు. ఇప్పటికైనా పనులు ఆపకుండా త్వరగాగా పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఉరడమ్మను దర్శించుకున్న విగ్రం శ్రీనివాస్‌గౌడ్

**మనూర్, జూన్ 2, ప్రభాతవార్త:** మండలంలోని పుల్‌కుర్తి గ్రామంలో కొనసాగుతున్న ఉరడమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన పూజా కార్యక్రమాల్లో శుక్రవారం మాజీ కేంద్ర ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్, విగ్రాం రామాగౌడ్ పీపుల్స్ వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ నాయకులు విగ్రాం శ్రీనివాస్‌గౌడ్ పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామస్థులు మహిపాల్‌రెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, విఠల్‌రెడ్డి, సంగారెడ్డి, మోహన్‌రెడ్డి, బాలు, శంకర్, పుల్లారెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, కల్లు గీత కార్మిక సంగం జిల్లా ఉపాధ్యక్షులు అంజగౌడ్, బిఆర్ఎస్ నాయకులు మన్వార్ ఖురేషి, జిన్నా, అశోక్, శంకర్‌గౌడ్, అహ్మద్, నాగరాజ్, క్రిష్ణగౌడ్ పాల్గొన్నారు.

## సోనియా గాంధీకి క్షీరాభిషేకం

**జహీరాబాద్, జూన్ 2, ప్రభాతవార్త:** తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలను శుక్రవారం పట్టణంలోని తన కార్యాలయంలో టిపిసిసి నేత వై నరోత్తం ఘనంగా జరుపుకున్నారు. ప్రత్యేక తెంగాణ ఇచ్చిన సోనియా గాంధీ, తెలంగాణ తల్లి చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నరోత్తం మాట్లాడుతూ ఎందరో బలిదానాలతో, సకల జనుల సమ్మెతో, సోనియాగాంధీ దయతో ప్రత్యేక తెలంగాణ ఏర్పడిందని గుర్తు చేశారు. నీళ్ల, నిధులు, నియామకాలతో కోసం ఏర్పడిన తెలంగాణలో గడిచిన 9 సంవత్సరాలలో రాష్ట్ర ప్రజల ఆశలు నెరవేరలేదని విచారం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నాగిశెట్టి, మండల కో-ఆప్షన్ సభ్యులు మైనోద్దిన్, ఎంపిటిసి సభ్యులు, నాయకులు బాబు, వినాయక్‌రెడ్డి, మహ్మద్ యూసుఫ్, ఈశ్వర్, బాల్‌రాజ్, యం జైపాల్‌నాయక్, శ్రీకాంత్, గఫార్, నిజామ్, చంగల్ జైపాల్, టీం నరోత్తం అన్న అధ్యక్షులు సునీల్ కుమార్ రాజేందర్, మైపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌తోనే గ్రామాల అభివృద్ధి


ఎస్సీ కమ్యూనిటీహాల్ భవన నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న దృశ్యం

**ములుగు, జూన్ 2 (ప్రభాతవార్త):** బిఆర్ఎస్ ప్రభుత్వంతో మారుమూల గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని ఎంపిపి లావణ్య అంజన్‌గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం ములుగుమండలం అలియాబాద్ గ్రామంలో రూ.20 లక్షల నిధులతో ఎస్సీ కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి స్థానిక సర్పంచ్‌తో కలిసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి లావణ్య అంజన్‌గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ జహంగీర్, డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డిలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధియే లక్ష్యంగా పనిచేస్తుందని, ప్రతి గ్రామంలో కులాల వారీగా కమ్యూనిటీ హాల్‌లు నిర్మించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఉపాధ్యక్షుడు దేవేందర్‌రెడ్డి, జిల్లా కో-ఆప్షన్ సభ్యుడు సయ్యద్ సలీం, రాష్ట్ర మైనార్టీ యువ నేత జుబేర్‌పాషా, ఏఎంసి వైస్ చైర్మన్ కోడూరు భూపాల్‌రెడ్డి, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు లింగారెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు గంగిశెట్టి గణేష్‌గుప్త, ఎంపిటిసిలు మధుసూదన్‌రెడ్డి, సీనియర్ నాయకులు నర్సంపల్లి అర్జున్‌గౌడ్, మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు శంకర్, నగేష్, కరుణాకర్‌రెడ్డి, కనకయ్య, యాదవ సంఘం మండల అధ్యక్షుడు నూనె వెంకటేష్‌యాదవ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రైతువేదికలో ఆవిర్భావ వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన దేవి రవీందర్

**కొండపాక, జూన్ 2, ప్రభాతవార్త :** తెలంగాణ అవిర్బావ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం కుకునూరుపల్లి మండలంలోని రైతువేదికలను రైతుబంధు సమితి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు దేవి రవీందర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుకునూరుపల్లి క్లస్టర్‌లోని రైతు వేదికల్లో రైతులతో కలిసి దశాబ్ది ఉత్సవాలను నిర్వహించాలని ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో రైతు వేదికల్లో ఏర్పాటు చేసిన సౌకర్యాలను తెలుసుకుంటున్నట్లు తెలిపారు. సమావేశాలకు వచ్చే రైతులకు ఏలాంటి సౌకర్యాలు కల్పిస్తున్నట్లు వివరించారు. అనంతరం ఏర్పాట్ల వివరాలను ఎఒను ఆడిగి తెలుసుకొని ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సూచించారు. ఆయన వెంట సర్పంచులు కొల శ్రీనివాస్, బచ్చలి మహిపాల్, కిరణ్ కుమార్ చారి, తాడెం దశరథం, ఎంపిటిసి భూములు గౌడ్, ఆత్మ కమిటీ డైరెక్టర్‌లు రమేష్‌రెడ్డి, పాల శంకర్, నాయకులు కృష్ణ, కొంతం రాజు, గౌటి అనిల్, రవి, ఎఒ ప్రియదర్శిని తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు


రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

**జిన్నారం, జూన్ 2, ప్రభాతవార్త:** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించిన జిన్నారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్డే కృష్ణ, వైస్ ఎంపిపి గంతు రమేష్, సోలక్‌పల్లి సర్పంచ్ శ్రీకాంత్‌రెడ్డి, పట్నం శ్రీనివాస్, శంకరయ్య, రాములు, పల్నాటి భాస్కర్, యాదయ్య, యనగండ్ల నరేందర్, విష్ణుమూర్తిస్వామి, కృష్ణారెడ్డి, భాస్కర్‌రెడ్డి, శివయాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే మండల పరిషత్ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించుకున్నారు. జిల్లా వైస్ ఎంపిపి గంగు రమేష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిఎల్‌పిఓ సతీష్‌రెడ్డి, ఎంపిడిఓ రాములు, జిన్నారం ఎంపిటిసి లావణ్య, నరేష్, సుపరిండెంట్ రాములు, కార్యాలయ సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

**హత్నూర మండలంలో...**
**హత్నూర, జూన్ 2, ప్రభాతవార్త:** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని హత్నూర మండలంలోని దౌల్తాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రదాత సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ మైనార్టీ విభాగం రాష్ట్ర కార్యదర్శి ఎం.ఏ.హకీమ్, మండల పార్టీ అధ్యక్షులు కిష్టయ్య, స్థానిక సర్పంచ్ కొన్యాల వెంకటేశం, యువజన కాంగ్రెస్ నర్సాపూర్ నియోజకవర్గ అధ్యక్షులు రియాజ్‌అలీ, కాంగ్రెస్ నాయకులు మహిపాల్‌రెడ్డి, నాగారం నర్సింలు, భాస్కర్‌రెడ్డి, శ్రీనునాయక్, ప్రసాద్, సజ్జాద్, ఈశ్వర్, యువజన కాంగ్రెస్ నాయకులు కమలాకర్, వలిగారి సాయికుమార్, కనుకుంట నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కవితను కలిసిన ఢిల్లీ వసంత్

**జహీరాబాద్, జూన్ 2, ప్రభాతవార్త:**
తెలంగాణ అవతరణ దినోత్సవాన్ని పురష్కరించుకుని శుక్రవారం హైద్రాబాద్‌లో ఎమ్మెల్సీ కవితను స్వగృహంలో సామాజిక ఉద్యమ కారుడు ఢిల్లీ వసంత్ మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. కవితకు పుష్పగుచ్ఛం అందించి దశాబ్ది ఉత్సవాల శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించినట్లు ఢిల్లీ వసంత్ పేర్కొన్నారు.


ఎమ్మెల్సీ కవితకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఢిల్లీ వసంత్


క్యాంప్ కార్యాలయంలో జండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

## క్యాంప్ కార్యాలయంలో అవతరణ వేడుకలు

జహీరాబాద్, జూన్ 2, ప్రభాతవార్త:
పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు జాతీయ జండాను ఆవిష్కరించి ప్రజలకు అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో రైల్వే బోర్డు సభ్యులు షేఖ్ ఫరీద్, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ గుండప్ప, మాజీ ఎంపిపి అధ్యక్షులు విజయ్‌కుమార్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు సయ్యద్ మోహివుద్దీన్, కేతకి ఆలయ కమిటి చైర్మన్ నీల వెంకటేశం, మాజీ మున్సిపల్ చైర్మన్‌లు మంకాల్ సుభాష్, మురళి క్రిష్ణ, అల్లాడి నర్సింలు, ముత్యాల చందు, ఇప్పపల్లి సొసైటీ చైర్మన్ దాసిర మచ్చందర్, పట్టణ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి, పట్టణ మహిళా అధ్యక్షురాలు మంజుల, మాజీ కౌన్సిలర్ రంగ అరుణ కుమార్, నాయకలు గోరేమియా, శికందర్, వైజ్యనాథ్, మిథున్‌రాజ్, ఇజ్రాయిల్ బాబి, పర్వేజ్, మహమ్మద్ అలీ, మోయిన్, జుబేర్, వెంకట్‌గుప్త, కళ్లెం చంద్రయ్య, టేకుమట్ల గణేష్, రవి, వంకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి పరామర్శ

**దుబ్బాక, జూన్ 2, ప్రభాతవార్త:** అక్బర్‌పేటభూంపల్లి మండలం వీరారెడ్డి పల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యానికి గురైన కాంగ్రెస్ పార్టీ నాయకుడు నరసింహారెడ్డిని శుక్రవారం ఆ పార్టీ దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డితో నాయకులు పరామర్శించారు.




